క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



నర్సంపేట : మండలంలోని బోజ్యానాయక్‌తండాకు చెందిన వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు బీజేపీలో పార్టీ మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బట్టు మదన్, బీజేవైఎం మండల బీజేవైఎం అధ్యక్షుడు ఆముదాల రమేశ్, నాయకులు అజ్మీర వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

మాదన్నపేట చెరువు నీటి విడుదల



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు నుంచి నీటిని ఐబీ ఏఈ నితీన్ ఆయకట్టు రైతులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు మత్తడికి చేరువలోకి వచ్చింది. దీంతో మాదన్నపేట చెరువులో జలకళ సంతరించుకుంది. చెరువు సామర్థ్యం 17.3 ఫీట్లు కాగా ఇప్పటికే 16 ఫీట్లకు నీరు చేరింది. మాదన్నపేట పెద్దకాల్వ కింద వ్యవసాయ భూముల్లో నాట్లు వేసేందుకు రైతులు ఏర్పాటు చేసుకుంటుండడంతో ఏఈ నితీన్ నీటిని విడుదల చేశారు.

పీహెచ్‌సీలో తనిఖీ



దుగ్గొండి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని హాజరు పటిక, ఓపీ రిజిస్టర్‌లను పరిశీలించారు. గర్భిణులు, బాలింతల వివరాలపై ఆరాతీశారు. అంగన్‌వాడీ కేంద్రాలన్నిటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్‌రాజ్, సిబ్బంది సాంబయ్య, సలోమీ, సవిత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



చెన్నారావుపేట : మండలంలోని కాల్‌నాయక్ తండా, తిమ్మరాయినిపహాడ్, నంబర్ కాలనీల్లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. దోమల నుంచి రక్షణ కోసం తప్పనిసరిగా దోమతెర వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ భద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు వికాస్‌గౌడ్, మమత, ఏఎన్‌ఎం పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ సురేందర్ పాల్గొన్నారు.

నేడు సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

గీసుకొండ : మండలంలోని ఊకల్ సొసైటీలో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు నేడు (శనివారం) ఉదయం 10.30 గంటలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. గతంలో సొసైటీ చైర్మన్‌గా మండల వీరస్వామి, వైస్ చైర్మన్‌గా చల్లా కృష్ణారెడ్డి వ్యవహరించగా వారిపై పలువురు డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా ఈ ఏడాది ఏప్రిల్ 6న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయగా అవిశ్వాస తీర్మానం నెగ్గిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో చైర్మన్ వీరస్వామి హైకోర్టును ఆశ్రయించి స్టే తీసుకురావడంతో అవిశ్వాస తీర్మాన అమలు నిలిచిపోయింది. తాజాగా కోర్టు స్టే ఎత్తివేయడంతో చైర్మన్, వైస్‌చైర్మన్‌కు మార్గం సుగమమైంది. సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సమావేశంలో డైరెక్టర్లు అందరూ హాజరుకావాలని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి తెలిపారు.

సీపీఎం నాయకుడి వర్ధంతి

గీసుకొండ : మండలంలోని కొమ్మాలలో సీపీఎం నేత గట్టు లింగారెడ్డి స్తూపం వద్ద ఆయన 42వ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. లింగారెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా రైతు కూలీల కోసం పోరాటాలు నిర్మించారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మచారి, వెంకన్న, గాదం సాంబయ్య, కొమురయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో నీటి కష్టాలు

● ఏడాదిగా వైద్యులు, సిబ్బందికి ఇబ్బందులు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సదుపాయం లేక వైద్యులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఆస్పత్రిలో మౌలిక వసతులూ కరువే. గతేడాది 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించినా అది మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేశారు. నీటి సదుపాయం కోసం వాటర్ ట్యాంక్ కూడా తెచ్చారు. అంతటితో వదిలేసారు. నాటి నుంచి ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యులకు, సిబ్బందికి, వైద్యం కోసం వచ్చే గర్భిణులకు, బాలింతలకు నీటి కష్టాలు తప్పడం లేదు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలో 11 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. 40 గ్రామపంచాయతీల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న పరిస్థితి. ప్రతీరోజు 120కిపైగా ఓపీకి రావడం పరిపాటి. ఆస్పత్రిలో గర్భిణులకు సేవలు అందించడంతోపాటు టీబీ, షుగర్, కుష్టు, తదితర సమస్యలతో వచ్చే బాధితులకు వైద్యం అందుతోంది.

నీరు లేక..

ఆస్పత్రిలో నీటి సదుపాయం లేకపోవడంతో మరుగుదొడ్లు, బాత్‌రూమ్ వినియోగంలో లేకుండా పోయాయి. వైద్యసేవలు అందించే సమయంలో ల్యాబ్‌లో పరికరాలు, పలు రకాల వస్తువులు శుభ్రం చేయడానికీ నీరు ఉండని దుస్థితి నెలకొంది. తాత్కాలికంగా కాంటిజెంట్ వర్కర్ సమీపంలోని ఓ ఇంటి నుంచి బకెట్లతో నీరు తెచ్చి పెడుతోంది.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



ఆస్పత్రి స్లాబ్‌పై పడేసిన వాటర్ ట్యాంకు

సిబ్బందికి ఇబ్బంది తప్పడం లేదు



నీటి సమస్యతో సిబ్బందికి ఇబ్బంది తప్పడం లేదు. అందరూ మహిళా ఉద్యోగులే. గర్భిణులు, రోగాలతో ఇబ్బంది పడుతున్న మహిళలూ వస్తుంటారు. ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రిలోని సమస్యలు పరిష్కరించాలి.

-సరోజ, వైద్యురాలు, పీహెచ్‌సీ, చెన్నారావుపేట

వారం రోజుల్లో పరిష్కరిస్తాం

ఆస్పత్రిలో నెలకొన్న నీటి సదుపాయం కల్పించడంతోపాటు ఇతర సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తాం. కాంట్రాక్టర్ పనులను మధ్యలో వదిలేసి వెళ్లారు. ఈ క్రమంలోనే పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టి సిబ్బందికి ఇబ్బంది లేకుండా చూస్తాం.

-రాజశేఖర్, డీఈ, నర్సంపేట

రూ.7 లక్షలు మంజూరు

ఆస్పత్రిలో అభివృద్ధి పనుల కోసం నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా గతేడాది ప్రభుత్వం రూ.7 లక్షలు మంజూరు చేసింది. సంబంధిత ఇంజనీర్ విద్యుత్ సదుపాయం కల్పించి నీటి, ప్లంబర్ పనులను వదిలేశారు. ఏడాదిగా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న దాఖలాల్లేవని సిబ్బంది, ఆస్పత్రికి వచ్చే రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మహాసభను విజయవంతం చేయండి



జాతీయ మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, నాయకులు

నర్సంపేట : పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఈనెల 7న జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డ్యాగల శ్రీనివాస్ కోరారు. మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను సంఘం పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాంకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కులాలు, వృత్తులు వేరైనా బీసీలంతా ఒక్కటేనని చెప్పారు. దేశ జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తప్పుడు విధానాలను నిరసిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జీజుల సాగర్, చెన్నూరి రవి, పట్టణ కార్యదర్శి వోడపెల్లి రమేశ్, నాయకులు మర్రి క్రాంతికుమార్, పెండ్యాల కృష్ణ, ఆవుల పృథ్వీరాజ్, కొలిపాక సుదాకర్, దాసరి సాయి, కాలకొండ సత్యంచారి, ఉడుత రవి, కందికొండ మల్లికాంబ, సంగెపు దుర్గ, బల్లు యాదగిరి, బేతి భాస్కర్, కందికొండ సదయ్య, శీరంశెట్టి రాజేందర్, నరేశ్, నాగరాజు, సర్వేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి



రాయపర్తి : స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ నాయకులు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ మండల స్థాయి నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. యూత్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, నాయకులు కోతి కల్యాణ్ గౌడ్, పీరని ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజును కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు బాషుమియా, కార్యదర్శి పరికి మధూకర్ మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు విస్తరిస్తున్న క్రమంలో దోమల మందు పిచికారీ చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని కోరారు. కార్యక్రమంలో పోగుల అశోక్, కోశాధికారి రాజేందర్, సమ్మెట కృష్ణ, మధు, దీక్షిత్, సారంగం, ఖాదర్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీకి అనుమతి అభినందనీయం



సుదర్శన్‌రెడ్డికి స్వీట్ తినిపిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలకు పూర్తిస్థాయి అనుమతులు మంజూరు కావడం అభినందనీయమని స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అనుమతులు మంజూరైన నేపథ్యంలో పట్టణంలోని సర్వాపురం శివారులోని మెడికల్ కళాశాల ఎదుట మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి, రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణు ముద్దల శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, సౌండ్ సిస్టమ్ బహూకరణ

సంగెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌కు విశ్రాంత ఉపాధ్యాయుడు సాంబశివరావు శత జయంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు శివప్రసాద్, కూతురు ఉమ రూ.33 వేల విలువైన రెండు కుట్టుమిషన్లు, సౌండ్ సిస్టమ్ బహూకరించారు. అనంతరం వారు మాట్లాడారు. సాంబశివరావు పాఠశాలలో 20 ఏళ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారని చెప్పారు. తమ తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు ఏటా రూ.30 వేల విలువైన సామగ్రి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం విక్రమ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు, సౌండ్ సిస్టమ్ అందజేస్తున్న శివప్రసాద్, ఉమ, తదితరులు

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం



సాక్షి నెట్‌వర్క్ : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల జిల్లాలోని నల్లబెల్లి, సంగెం, గీసుకొండ, వర్ధన్నపేట, రాయపర్తి, తదితర మండలాల్లో కాంగ్రెస్ పార్టీ, అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సంబురాలు నిర్వహించారు. పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు. బాణసంచా పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు.


వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖానాపురం : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రాంచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు, ఎంపీడీఓ కార్యాలయ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పైడి, రాంచందర్ మాట్లాడారు. వర్షాకాలం మొదలై సుమారు నెల రోజులు గడుస్తున్నా గ్రామాల్లో ఇప్పటివరకు దోమల నివారణ మందు పిచికారీ చేయకపోవడం దారుణమన్నారు. ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామాల్లో వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. గతంలో డెంగీ, మలేరియా కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాత్రి కుమార్, ఐతె భిక్షం, జనగాం దేవస్వామి, బోనగిరి సారయ్య, రామ్మూర్తి, సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరుకులు పంపిణీ



రాయపర్తి : మండలంలోని రావులతండా గ్రామపరిధిలోని విద్యానగర్‌తండాకు చెందిన నేతావత్ రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్‌ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల, ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపించారు. ఆయన పంపించిన సరుకులను ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబాన్ని శ్రీనివాస్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సురేందర్ రాథోడ్, సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ అనిల్, శ్రీధర్, రాజేశ్, వీరన్న, భద్రు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో గౌడ సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెరుగు వెంకన్న, ఉపాధ్యక్షుడిగా మండల మధూకర్, కార్యదర్శిగా ముత్యాల తిరుపతి, డైరెక్టర్లుగా సుదగాని గోపాల్, పల్లె యాకయ్య, బొమ్మెర ఎర్ర కొంరయ్య, బండి కొంరయ్య, రేసు మల్లయ్య, తాళ్లపెల్లి నవీన్, బొమ్మెర చిన్నకుమారస్వామి, సభ్యులు ఎన్నికయ్యారు.

భూమిని శ్మశానవాటికకు కేటాయించాలి

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని సర్వే నంబర్ 115, 116, 117ల్లోని ప్రభుత్వ పంచరాయి భూమిని దళితుల కోసం శ్మశానవాటికకు కేటాయించాలని ఆ కుల సంఘం గ్రామ అధ్యక్షుడు చిలక స్వామి, కుల పెద్దలు నమిండ్ల బాబు, బొమ్మెర కొమ్మాలు కోరారు. ఈ మేరకు వారు స్థలాన్ని శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. కొన్నేళ్లుగా దళితులు సదరు భూమిని స్మశానవాటికకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమి సుమారు రెండెకరాలు ఉండగా రోడ్డు వెడల్పులో కొంత పోగా ప్రస్తుతం సుమారు ఎకరానికి పైగా ఉంటుందని తెలిపారు. కాగా గ్రామానికి చెందిన బోయిన నాగరాజు సదరు ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు సర్వే చేసిశానవాటిక కోసం అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో మల్లయ్య, వీరేశం, భిక్షపతి, సాంబయ్య, స్వామి, రవీందర్ పాల్గొన్నారు.



ఆక్రమణకు గురైందని చూపిస్తున్న దళితులు

తల్లిపాలు శిశువుకు శ్రేష్ఠం



దుగ్గొండి: సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్

దుగ్గొండి : తల్లి పాలు శిశువుకు శ్రేష్ఠమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని తొగర్రాయి అంగన్‌వాడీ కేంద్రం–1లో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహనలో ఆయన మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం చాలా ముఖ్యమన్నారు. ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువు మెదడు అభివృద్ధి చెందుతుందని, తల్లికి రొమ్ము, అండాశయం క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యురాలు దుర్గారాణి, పీహెచ్‌ఎన్ మనోజ, హెల్త్ సూపర్‌వైజర్ సంధ్య, ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీడీపీఓ శ్రీదేవి, స్త్రీ వైద్యనిపుణురాలు శశిజ్యోత్స్న, వనిత, లక్ష్మి మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ హేమలత, సూపర్‌వైజర్ రాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నిర్మల, హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, అంగన్‌వాడీ టీచర్లు నల్ల భారతి, గౌసియా, వాణి, ఆశాకార్యకర్తలు రమ, జమున, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేట క్లస్టర్ పరిధిలోని భద్రుతండాలో ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యురాలు రుచిత మాట్లాడారు. తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని చెప్పారు. రెండేళ్ల వయస్సు వచ్చే వరకు శిశువుకు తల్లిపాలే పట్టించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, కార్యదర్శి శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, నిర్మల, రాణి, శాంత పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధ మాట్లాడారు. ఆహార పదార్థాలు, పిల్లలకు బోధించే పుస్తకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రజిత, సరోజన, కలాం ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధూకర్, కృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

'రుణాల రెన్యువల్' అక్రమాలపై విచారణ

సాక్షి స్పందన

నల్లబెల్లి : 'రుణాల రెన్యువల్‌లో అక్రమాలు' శీర్షికతో మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో చోటు చేసుకున్న అక్రమాలపై జులై 31న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కీరూనాయక్ స్థానిక పీఏసీఎస్ కార్యాలయానికి శుక్రవారం చేరుకుని విచారణ చేపట్టారు. రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్రమాలను గుర్తించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాలో పంట రుణాలు మాఫీ కాని రైతుల అభ్యంతరాలను, అక్రమాలకు సంబంధించిన వివరాలను పొందుపర్చి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సీఈఓ నాగెల్లి మొగిలిని ఆదేశించారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని కీరూనాయక్ చెప్పారు.



వివరాలు సేకరిస్తున్న కీరూనాయక్

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

పీఏసీఎస్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై లోతుగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో నాయకులు కీరూనాయక్‌ను విచారణ సందర్భంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివరెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ రఘుపతిరావు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్‌సింగ్, నాయకులు తేజావత్ సమ్మయ్య, మోహన్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ రమణమూర్తి

నర్సంపేట రూరల్ : బాల్యవివాహాల నివారణకు సమాజంలోని ప్రతీఒక్కరూ కృషి చేయాలని నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి అభివర్ణించారు. స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, గర్ల్స్ అడ్వకసీ యాక్షన్ సహకారంతో ముద్రించిన వాల్‌పోస్టర్లను స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బాల్యవివాహాలు సామాజిక నేరమని చెప్పారు. బాల్యంలోనే వివాహాలు జరగడాన్ని నిరోధించడానికి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. 18 ఏళ్ల లోపు వయస్సున్న ఆడపిల్లలకు, 21 ఏళ్లలోపు వయస్సున్న మగ పిల్లలకు వివాహాలు చేయడం నేరమని స్పష్టం చేశారు. వివాహం జరిపించిన, హాజరైన అందరూ శిక్షార్హులేనని తెలిపారు. కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితుల అరెస్ట్, విడుదల

పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండ, ఏనుగల్ గ్రామాలకు చెందిన గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితులను చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేసి విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో బోయినపల్లి యుగంధర్, ధంశెట్టి నర్సింగం, దేవేందర్, తదితరులున్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలని రాస్తారోకో

వర్ధన్నపేట : మండలంలోని గుబ్బెడితండాకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతూ తండావాసులు వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని గుబ్బెడి తండా నుంచి దుబ్బతండా వరకు బీటీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.

గుడుంబా విక్రేతపై కేసు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్‌కు చెందిన గోపాల్‌రెడ్డి నగర్‌లో ధారావత్ లక్ష్మి ఆమె ఇంటి ఎదుట విక్రయిస్తున్న పది లీటర్ల గుడుంబాను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసినట్లు సీఐ బాబూలాల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దుగ్గొండి : మండలంలోని మల్లిపల్లికి చెందిన కొత్తపల్లి రమేశ్ ద్విచక్ర వాహనంపై వరంగల్ నుంచి స్వగ్రామానికి వస్తుండగా వరంగల్ నుంచి వస్తున్న ఆటో గిర్నిబావి సమీపంలో వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. రమేశ్ తలకు తీవ్ర గాయాలవగా ఆయనను చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు.

నివాళి

ఖానాపురం : మండలంలోని దబ్బీర్‌పేటకు చెందిన పడిదల స్వరూప(48) అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి గురువారం మృతి చెందగా ఆమె మృతదేహానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

గీసుకొండ : మండలంలోని ఊకల్ క్రాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి జన్మదినం, వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకుడు కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు అన్నదానం చేశారు. భారీ కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. నాయకుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని అతిథి అనాథాశ్రమంలో దివ్యాంగులకు అల్పాహారం, భోజనం అందజేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, వీరగోని రాజ్‌కుమార్, రమేశ్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ సరికాదు'

రాయపర్తి : ఎస్సీ వర్గీకరణ సరికాదని మాల సంఘం మండల అధ్యక్షుడు సింహాద్రి అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటించకుండా కోర్టు ద్వారా చెప్పించడాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కముటం వీరస్వామి, జిల్లా యూత్ అధ్యక్షుడు ఉబ్బని మధు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్సంపేట : పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు బాల్నె సర్వేశంను అతడి సతీమణి చంద్రకళ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. తొలుత మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం పట్టణానికి చెందిన విలాసాగరపు సుదర్శన్ గౌడ్, పోలెబోయిన కోటయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గట్టికల్‌లో..

రాయపర్తి : మండలంలోని గట్టికల్‌లో బీఆర్‌ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశీనాథం సమీప బంధువు నర్సింహుల సోమయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.